ఘనంగా మల్లారెడ్డి పెళ్లిరోజు వేడుకలు

మేడ్చల్: మాజీ మంత్రి, ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి వివాహ వేడుకలు బోయినిపల్లిలోని క్యాంపు కార్యాలయంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఘనంగా సత్కరించి, శుభాకాంక్షలు తెలిపారు.

ఘట్‌కేసర్: మాజీ మంత్రి మల్లారెడ్డి కి పెళ్లిరోజు శుభాకాంక్షలు తెలుపుతున్న బండారి శ్రీనివాస్ గౌడ్ తదితరులు

కీసర :మాజీ మంత్రి మల్లారెడ్డి వివాహ వార్షికోత్సవం సందర్భంగా పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలుపుతున్న మండల పార్టీ అధ్యక్షులు సుధాకర్‌రెడ్డి, మాజీ జడ్పీటీసీ వెంకటేశ్‌లు

జవహర్‌నగర్: ఎమ్మెల్యే మల్లారెడ్డి దంపతులకు పెళ్ళి రోజు శుభాకాంక్షలు తెలుపుతున్న మాజీ మేయర్ మేకల కావ్య, బీఆర్ఎస్ శ్రేణులు

రెయిన్ వాటర్ పనులు పరిశీలన

ఉప్పల్, మార్చి 19: రింగ్‌రోడ్డులోని జంక్షన్‌లో వర్షపు నీటి నిల్వ నిర్మాణ పనులను బుధవారం ఇంజనీరింగ్ అధికారులు పరిశీలించారు.ఈ సందర్భంగా కోటి పది లక్షల వ్యయంతో చేపడుతున్న వరద నీటి నిలువ పనులను పర్యవేక్షించి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి సి ఈ రత్నాకర్, ఎల్ బి నగర్ జోన్ ఎస్ఈ అశోక్ రెడ్డి, ఈఈ హరిలాల్, అధికారులు ఉన్నారు.

మహంకాళి ఆలయంలో చోరీ

శామీర్‌పేట్, మార్చి 19: ఆలయం హుండీలోని డబ్బులు అపహరించుకు పోయిన సంఘటన శామీర్ పేట్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఆదివారం అర్ధరాత్రి చోటు చేసుకుంది. పోలీసులు, స్థానికుల కథనం ప్రకారం.. మండల పరిధిలోని అలియాబాద్ మహంకాళి అమ్మవారి ఆలయంలో గుర్తుతెలియని వ్యక్తులు చొరబడి హుండీని పగలగొట్టారు. అందులోని డబ్బులను ఎత్తుకెళ్లారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

కాప్రా: మున్సిపల్ కార్మికులకు ఫిబ్రవరి నెల జీతాలు వెంటనే చెల్లించాలని కోరుతూ సర్కిల్ అధికారులకు వినతిపత్రం ఇస్తున్న సీఐటీయూ నాయకులు



కీసర: నాలుగు నెలల నుంచి జీతాలు ఇవ్వకపోవడంతో చీర్యాల్ వార్డు కార్యాలయం ఎదుట ధర్నా చేస్తున్న మున్సిపల్ సిబ్బంది

జీతాల కోసం రోడ్డెక్కిన మున్సిపల్ కార్మికులు

కాప్రా,మార్చి19: జీహెచ్ఎంసీ కాప్రా సర్కిల్‌లో పనిచేస్తున్న మున్సిపల్ కార్మికులకు ఫిబ్రవరి నెల జీతాలు వెంటనే చెల్లించాలని సీఐటీయూ నాయకులు డిమాండ్ చేశారు. సీఐటీయూ జిల్లా సహాయక కార్యదర్శి జి. శ్రీనివాసులు ఆధ్వర్యంలో మున్సిపల్ అధికారులకు బుధవారం వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతినెల 5,6 తేదీలలో కార్మికులకు జీతాలు ఇచ్చేందని,ఈసారి మార్చి 20 వచ్చినా ఇంతవరకు జీతాలు ఇవ్వలేదని, దీంతో కార్మికులు తీవ్రంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. కేవైసీ పేరుతో కాలయాపన చేస్తూ జీతాలు చెల్లించకుండా కార్మికులను ఇబ్బందులకు గురి చేయడం సరికాదన్నారు. వెంటనే సంబంధిత అధికారులు కేవైసీ సమస్యను పరిష్కరించి, కార్మికులకు జీతాలు చెల్లించాలని డిమాండ్ చేశారు.కార్యక్రమంలో మున్సిపల్ నాయకుడు ఎన్.దశరథ్, సీఐటీయూ సీనియర్ నాయకుడు పి. వెంకట్ పాల్గొన్నారు.

దమ్మాయిగూడ మున్సిపల్ ఎదుట

కీసర: నాలుగు నెలల నుంచి జీతాలు ఇవ్వకపోవడంతో దమ్మాయిగూడ మున్సిపల్ సిబ్బంది వార్డు కార్యాలయం ఎదుట బుధవారం ధర్నా చేశారు. పెద్ద ఎత్తున్న ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ నిరసనకు దిగారు. తాము చాలీచాలని జీతాలతో కాలం వెళ్లదీస్తున్నామని, అయినా ఇచ్చే జీతాలు కూడా సక్రమంగా ఇవ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. గడిచిన సంవత్సరం నుంచి బట్టలు, సబ్బులు, నూనె ఇవ్వడం లేదని అన్నారు. ఈ విధంగా ఇబ్బందులకు గురి చూస్తే తాము ఏ విధంగా బ్రతుకాలని ప్రభుత్వ పనితీరుపై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు.

ఏకసభ్య కమిషన్ కాదు.. ఏకపక్ష కమిషన్

ఉప్పల్,మార్చి 19: ఉప్పల్ రింగ్ రోడ్డులోని అంబేద్కర్ విగ్రహం ముందు మాల మహానాడు ప్రతినిధులు బుధవారం నల్లజెండాలతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మనువాదాన్ని మళ్ళీ తేవడానికే ఎస్సీ వర్గీకరణ బిల్లు తీసుకువచ్చారని చెప్పారు. మాలలు ప్రత్యక్ష ఉద్యమాలను చేపట్టాలి, న్యాయ పోరాటం, రాజకీయ పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. త్వరలో భవిష్యత్ కార్యాచరణ ప్రకటిస్తామన్నారు. ఈకార్యక్రమంలో జాతీయ అధికార ప్రతినిధి దార సత్యం, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చిప్పల నర్సింగరావు, రాష్ట్ర ఉపాధ్యక్షులు నాయకోటి రవికాంత్, రాష్ట్ర కార్యదర్శి రెడ్డిమళ్ళ కృష్ణ, నాయకులు శంకర్ బాబు, తదితరులు పాల్గొన్నారు.

బోడుప్పల్‌లో తాగునీటి కష్టాలు మొదలు

బోడుప్పల్, మార్చి 19: బోడుప్పల్ నగరపాలక సంస్థ పరిధిలో తాగునీటి కష్టాలు మొదలయ్యాయి. 160 కాలనీలు, 1,5 లక్షల జనాభా,36వేల పైచిలుకు గృహాలు కలిగిన బోడుప్పల్ నగర పాలక సంస్థ పరిధిలో గతంలో రోజు విడిచి రోజు తాగునీరు సరఫరా జరిగేది. వేసవి కాలం సమీపిస్తున్న నేపథ్యంలో జలమండలి అధికారులు ప్రస్తుతం మూడు,నాలుగు రోజులకు ఒకసారి తాగునీటిని సరఫరా చేస్తున్నారు. కీలక ప్రాంతాల్లో రెండు రోజులకు ఒకసారి నీటిని వదులుతున్నా.. మరికొన్ని ప్రాంతాల్లో ప్రజలు తీవ్ర నీటి ఇబ్బందిని ఎదుర్కొంటున్నారు. ఎండలు తీవ్రమవుతున్న నేపథ్యంలో నీటి ఎద్దడిని తట్టుకునేందుకు జలమండలి అధికారులు ప్రత్యేక చర్య తీసుకుంటున్నారు .నీటి వృథా జరగకుండా స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నారు. తాగునీరు సరిగా సరఫరా జరగడం లేదని ప్రతిరోజు భారీగా ఫిర్యాదులు అందుతున్నాయి. సిబ్బంది సమన్వయ లోపంతో తాగునీటి సరఫరాలో ఇబ్బందులు ఏర్పడుతున్నాయని అధికారులు తెలుపుతున్నారు.

సకాలంలో ఆస్తిపన్నులు చెల్లించాలి



సమావేశంలో మాట్లాడుతున్న ఐలా చైర్మన్ రోషిరెడ్డి, తదితరులు

చర్లపల్లి, మార్చి 19: చర్లపల్లి పారిశ్రామికవాడలో పారిశ్రామికవేత్తలు ఆస్తిపన్నును సకాలంలో చెల్లించి పారిశ్రామికవాడ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని పారిశ్రామికవాడ ఐలా చైర్మన్ జక్కా రోషిరెడ్డి పేర్కొన్నారు. పారిశ్రామికవాడలోని ఐలా కార్యాలయంలో 31వ మేనేజింగ్ కమిటీ సమావేశాన్ని ఐలా కమిషనర్ ప్రభాకర్, ఐలా కార్యదర్శి వెంకటేశ్వర్‌రెడ్డిల ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించారు. ఈఈ కార్యక్రమంలో ఐలా కోశాధికారి వెంకటరామిరెడ్డి, వైస్ చైర్మన్ పీఎస్ఎన్.ప్రసాద్, సంయుక్త కార్యదర్శి హనుమాన్ ప్రసాద్‌లతో పాటు పెద్ద సంఖ్యలో పారిశ్రామికవేత్తలు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఆశ కార్యకర్తల ముందస్తు అరెస్ట్

శామీర్ పేట్, మార్చి 19: అరెస్టులతో పోరాటాన్ని ఆపలేరని ఆశ కార్యకర్తలు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. హక్కుల సాధనకు కలెక్టరేట్ కార్యాలయ ముట్టడిలో భాగంగా బుధవారం వెళ్లనున్న ఆశలను ముందస్తు అరెస్ట్ చేసారు. దీంతో ఆశలు పోలీస్ స్టేషన్లో బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. నిరసన వ్యక్తం చేసిన ఆశ కార్యకర్తలను అరెస్ట్ చేసి శామీర్‌పేట్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ మండల కార్యదర్శి కిష్టప్ప, ఉన్ని కృష్ణా, ఆశ కార్యకర్తలు ప్రమీల, లలిత, మాధవి, కవిత, పద్మ, బాలమణి, శమంత పాల్గొన్నారు.

అన్ని రూట్లల్లో బస్ సౌకర్యం కల్పించాలి: ఎమ్మెల్యే

మల్కాజిగిరి, మార్చి 19: మల్కాజిగిరి నియోజకవర్గంలో అన్ని రూట్లలో బస్సు సౌకర్యం కల్పించాలని కోరు తూ బుధవారం ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అసెంబ్లీహాల్లో రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ను కలిసి వినతి పత్రం అందజేశారు.

ఆకట్టుకున్న 'స్నేహం కోసం' నాటిక ప్రదర్శన

నాటిక ప్రదర్శనలో ఓ సన్నివేశం

మల్లాపూర్, మార్చి 19: రాష్ట్ర చలనచిత్ర టీవీ నాటక రంగ అభివృద్ధి సంస్థ, శివ ఆర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బుధవారం మల్లాపూర్ డివిజన్ నెహ్రూనగర్‌లోని ఆంజనేయ స్వామి ఆలయ ప్రాంగణంలో స్నేహం కోసం సందేశాత్మక నాటిక ప్రదర్శన నిర్వహించారు. రచన, నటన, దర్శకత్వం వహించిన రక్త కన్నీరు నాగభూషణం, బళ్లారి రాఘవ అవార్డు గ్రహీత, మాడుగుల కృష్ణమోహన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ నాటిక ప్రదర్శన చూపరులను ఎంతగానో ఆకట్టుకున్నది. ఈ నాటిక ప్రదర్శనలో ప్రము ఖ రంగస్థల టీవీ, సినీ నటుడు ధనుంజయ పాత్రలో ఐరేని రమేష్‌గౌడ్, సహజనటి చలాకి తార బిరుదు గ్రహీత జి. మనుప్రియ, ఆకెళ్ళ గోపాలకృష్ణ, దొంతి జంగయ్య గౌడ్, ఏ.బీ.వీ రాయలు, చీనేపల్లి నాగరాజ్, తదితరులు పాల్గొన్నారు.

మహిళా భవన్‌ను ఉపయోగంలోకి తీసుకొస్తాం

ఉప్పల్, మార్చి 19: చిల్కానగర్ డివిజన్‌లోని మహిళా భవన్ శిథిలావస్థకు చేరిందని స్కూల్ ప్రిన్సిపాల్ పలు అంశాలపై కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్ దృష్టికి తీసుకెళ్లారు.దీంతో అక్కడ జరగుతున్న పనులను అధికారులతో కలిసి బుధవారం పర్యవేక్షించారు. అనంతరం కార్పొరేటర్ గీతా ప్రవీణ్‌మాట్లాడుతూ మహిళా భవన్‌ను మళ్ళీఉపయోగంలోకి తీసుకువస్తామన్నారు. కార్యక్రమంలో అధికారులు డీఈ వెన్నెల్‌గౌడ్, ఏఈ రాధిక,వర్క్ ఇన్‌స్పెక్టర్ కేదార్, బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్,కొండలరెడ్డి, జగన్,శ్రీనివాస్ మౌలాలి, తదితరులు పాల్గొన్నారు.

'పది' పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి

మేడ్చల్ కలెక్టరేట్, మార్చి 19: ఈనెల 21వ తేదీ నుంచి మొదలయ్యే 10వ తరగతి పరీక్షలకు 230 పరీక్ష కేంద్రాల్లో 47930 విద్యార్థులు పరీక్షలు రాస్తున్నారని డీఈఓ విజయకుమారి ఒక ప్రకటనలో తెలిపారు. 47322 మంది విద్యార్థులు రెగ్యులర్ కాగా 608 మంది విద్యార్థులు ప్రైవేట్‌గా పరీక్షలకు హాజరుకానున్నారు. ఏప్రిల్ 4వ వరకు జరిగే పరీక్షలు ఉదయం 9:30 నుంచి మధ్యాహ్నం 12.30 వరకు ఉంటాయని, సైన్స్ పేపర్‌కు సంబంధించి పార్ట్- I భౌతిక శాస్త్రం, పార్ట్- II జీవశాస్త్రం వేర్వేరు తేదీల్లో ఉదయం 9:30 నుంచి 11:00 గంటలకు వరకు నిర్వహిస్తామని చెప్పారు.హాల్ టికెట్లను సంబంధిత పాఠశాలలకు అందించామని, విద్యార్థులు పాఠశాల ప్రధానోపాధ్యాయుల నుంచి హాల్ టికెట్లను పొందాలని సూచించారు. www. bsetelangana que వెబ్ సైట్ నుండి విద్యార్థులు హాల్ టికెట్లను పరీక్షలు హాజరు కావాలని తెలిపారు.

షార్ట్ సర్క్యూట్‌తో అగ్నిప్రమాదం

కీసర: కీసరలో షార్ట్ సర్క్యూట్‌తో చంద్రగిరి కాలనీలోని రైతు వేదిక ముందు ఎల్‌ఆర్‌స్టీల్ అండ్ హార్డ్‌వేర్‌లో షార్ట్ సర్క్యూట్‌తో అగ్ని ప్రమాదం జరిగింది. అప్రమత్తమైన సిబ్బంది వెంటనే బయటకు పరుగులు తీశారు. వెంటనే ఫైర్ ఇంజన్‌కు సమాచారం ఇవ్వడంతో అగ్నిమాపక సిబ్బంది అక్కడికి చేరుకొని మంటలను ఆర్పారు. ఎలాంటి ప్రాణ నష్టం జరుగలేదు.

భూసేకరణకు నేడు గ్రామ సభలు

మేడ్చల్ కలెక్టరేట్, మార్చి 19: ప్యారడైజ్ జంక్షన్ నుంచి శామీర్ పేట్ ఓఆర్ఆర్ జంక్షన్ వరకు ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణం భూసేకరణ కోసం పునరావాసం, పునరుపాధి కల్పన కోసం గ్రామసభలను నిర్వహిస్తున్నట్లు జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. అల్వాల్ మండలంలోని అల్వాల్, లోతుకుంట గ్రామాలకు సంబందించి ఈనెల 20న గురువారం ఉదయం 10:30 గంటలకు సిద్ధార్థ వినాయక విద్యానికేతన్, ఐటీఐ కళాశాల అల్వాల్ లో గ్రామసభ ఉంటుందని అన్నారు. శామీర్ పేట్ మండలం లోని హకీంపేట్, దేవరయంజాల్, తూముకుంట గ్రామాలకు ఈనెల 20న గురువారం ఉదయం 11:30 గంటలకు తూముకుంట మున్సిపల్ కార్యాలయం వద్ద గ్రామసభ నిర్వహిస్తామని, ఎలాంటి అభ్యంతరములు ఉన్నచో గ్రామసభ తెలియజేయాలని సూచించారు.

ఎలివేటెడ్ కారిడార్‌ను సత్వరం పూర్తి చేయాలి

ఉప్పల్, మార్చి 19 : ఉప్పల్ నుంచి నారపల్లి ఫ్లై ఓవర్ పనులను వెంటనే పూర్తి చేయాలని కోరుతూ సీపీఎం పార్టీ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఈనెల 22న ఉదయం 9:30 గంటలకు చేనిగచర్ల చౌరస్తా నుంచి ఉప్పల్ రింగ్ రోడ్డు వరకు పాదయాత్ర నిర్వహిస్తున్నట్లు సర్కిల్ సీపీఎం పార్టీ కార్యదర్శి జే.వెంకన్న తెలిపారు. ఈ పాదయాత్రను సీపీఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ జాన్ వెస్లీ ప్రారంభిస్తారని,అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయగలరని కార్యదర్శి వెంకన్న తెలిపారు.

రంజాన్‌ను ప్రశాంతంగా జరుపుకోవాలి

ఉప్పల్, మార్చి 19: ముస్లింలు ప్రశాంతంగా రంజాన్ పండుగను జరుపుకోవాలని నాచారం డివిజన్ కార్పొరేటర్ శాంతి సాయి జెన్ శేఖర్ సూచించారు. నాచారంలోని 9 మసీదుల వద్ద ఎలాంటి అసౌకర్యాలు లేకుండా చూడాలని మసీదు పెద్దలు బుధవారం కార్పొరేటర్ శాంతి సాయిజెన్ శేఖర్ కలిసి విన్నవించారు.

'పది' విద్యార్థులకు పరీక్ష సామగ్రి పంపిణీ

రామంతాపూర్, మార్చి 19: స్వచ్ఛంద సేవకుడు రామంతపూర్‌కు చెందిన కంది శ్రవణ్ రెడ్డి ఆధ్వర్యంలో హబ్సిగూడ ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు బుధవారం పరీక్షల సామగ్రిని పంపిణీ చేశారు. కార్యక్రమంలో హబ్సిగూడ జడ్పీఎస్ఎస్ స్కూల్ సిబ్బంది,మాజీ కౌన్సిలర్ ఆగి రెడ్డి, సుధాకర్ రెడ్డి , డివిజన్ అధ్యక్షులు విజయ్ కుమార్ పాల్గొన్నారు.

మహిళ అదృశ్యం

సంధ్యారాణి (ఫైల్)

నేరేమెట్,మార్చి 19: మహిళ అదృశ్యమైన సంఘటన నేరేడ్‌మెట్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. ఎస్సై చంద్రశేఖర్ కథనం ప్రకారం..వినాయకనగర్ డివిజన్ సంతోషి మానగర్ కాలనీలో నివాసం ఉంటున్న ఎన్. సంధ్యారాణి (పూజారాణి)(24) ఈనెల 15న రాత్రి ఇంటినుంచి బయటికి వెళ్లింది. ఈ రోజువరకు ఇంటికి చేరుకోలేదు. భర్త అంతటా వెతికినా ఆచూకీ తెలియరాలేదు. బుధవారం భర్త సంతోష్ నేరేడ్‌మెట్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని విచారిస్తామని తెలిపారు.

వీధి దీపాలు లేక తీవ్ర ఇబ్బందులు

బోడుప్పల్, మార్చి 19: బోడుప్పల్ నగరపాలక సంస్థ పరిధిలోని అధికారులు ఫిర్యాదులు చేసినా పట్టించుకోవడంలేదని నగర పరిధిలోని రాజశేఖర్ కాలనీవాసులు ఆరోపిస్తున్నారు. రాజశేఖర్ కాలనీ ప్రధాన రహదారి 40 ఫీట్ రోడ్డులో వీధి దీపాలు వెలగక నెల రోజులు గడుస్తుందని, పలుమార్లు ఫిర్యాదు చేసినా స్పందించడం లేదని వాపోతున్నారు. పౌర సేవ కేంద్రం వద్ద ఉంచిన ఫిర్యాదు బుక్కులో ఇప్పటికే మూడుసార్లు సమస్యను ప్రస్తావించామని అయినా అధికారులు స్పందించడం లేదని తెలిపారు. సాయంత్రం 6 గంటల తర్వాత రోడ్డుపై మహిళలు నడిచే పరిస్థితి లేదని వెంటనే స్పందించి సమస్యను పరిష్కరించాలని వారు కోరారు

చర్లపల్లి రైల్వే టెర్మినల్‌కు వెళ్లే రోడ్డుపై ఏరులైన పారుతున్న మురుగు

రహదారిలో నిలిచిపొయిన డ్రైనేజీ నీరు

చర్లపల్లి, మార్చి 19: చర్లపల్లి డివిజన్ పరిధిలోని భరత్‌నగర్ చర్లపల్లి రైల్వే టెర్మినల్‌కు వెళ్లే రహదారిలో మురుగునీరు ఎరులైపారుతున్న సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవడంలో పూర్తిగా విఫలమవుతున్నారని చర్లపల్లి కాలనీల సమాఖ్య అధ్యక్షుడు ఎంపెల్లి పద్మారెడ్డి పేర్కొ న్నారు. బుధవారం భరత్‌నగర్‌లోని రైల్వే టెర్మినల్‌ను సందర్శించిన అనంతరం ఆయన మాట్లా డుతూ కోట్లాది నిధులతో చర్లపల్లి రైల్వే టెర్మినల్‌ను నిర్మించారని, పెద్ద చర్లపల్లి రహదారి మధ్యలో మురుగునీరు ఎరులైపారుతూ కుంటలను తలపిస్తున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. నిత్యం వేలాదిగా తరలివెళ్లే స్థానికులు, ప్రయాణికులు, కార్మికులు, వాహనాదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, సంబంధిత అధికారులు దృష్టి సారించి రహదారి వెంట డ్రైనేజీ నీరు నిలువకుండా చర్యలు తీసుకోవాలని, లేనిచో ఆందోళన కార్యక్రమాలు చేపడుతా మని ఆయన హెచ్చరించారు.కార్యక్రమంలోసీసీఎస్ ప్రతినిధులు, కాలనీవాసులు పాల్గొన్నారు.

మహిళల భద్రతకు అధిక ప్రాధాన్యం ఇవ్వాలి

మేడిపల్లి పోలీస్ స్టేషన్లో రికార్డులను పరిశీలిస్తున్న సీపీసుధీర్ బాబు

పీర్జాదిగూడ మార్చి 19: శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా బుధవారం రాచకొండ సీపీ సుధీర్‌బాబు ఏపీఎస్ మేడిపల్లి పోలీస్ స్టేషన్‌ను ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన సిబ్బంది పనితీరు, శాంతి భద్రతల పరిరక్షణ,ప్రజలకు అందిస్తున్న సేవలను అడిగి తెలుసుకున్నారు.

అనంతరం స్టేషన్ రికార్డులను పరిశీలించడంతో పాటు రిసెప్షన్, పెట్రోలింగ్ స్టాప్ వంటి పలు విభాగాల పనితీరు, సీసీటీవీల నిర్వహణ వంటి అంశాలను సమీక్షించారు. సమస్యాత్మక ప్రాంతాల సిబ్బంది ఎల్లవేళలా అప్రమత్తంగా ఉండాలని అధికారులను ఆదేశించారు. మహిళా భద్రతకు అధిక ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు.

బీటెక్ విద్యార్థిని అదృశ్యం

పోచారం,మార్చి19: బీటెక్ విద్యార్థిని అదృశ్యమైన ఘటన బుధవారం పోచారం పోలీస్టేషన్‌లో జరిగింది. పోలీసుల కథనం ప్రకారం.. పోచారం మున్సిపాలిటీ సాయి నగర్ కాలనీలో కుటుంబ సభ్యులతో కలిసి ఉంటున్న దీపిక (20) ఓ యూనివర్సిటీలో బీటెక్ మొదటి సంవత్సరం చదువుతుంది. రెండు నెలలుగా కళాశాల బస్ డ్రైవర్‌తో ఫోన్ లో తరుచుగా మాట్లాడుతున్నట్లు గుర్తించిన కుటుంబ సభ్యులు రెండు నెలల నుంచి కళాశాలకు పంపడం లేదు.దీంతో ఈనెల 18 ఇంట్లో నుంచి వెళ్ళిపోయింది. బంధువుల ఇండ్లలో,స్నేహితుల వద్ద గాలించినా ఫలితం లేకపోడంతో కుటుంబ సభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోధు చేసుకొని పోలీసులు దర్యాప్తు జరుపుతున్నారు.

ఐక్యంగా పోరాడి గురుకుల్‌ను కాపాడుకోవాలి

ఘట్‌కేసర్ పోస్టాఫీసు వద్ద ఉత్తరాలను పోస్టు చేస్తున్న పూర్వ విద్యార్థులు

ఘట్ కేసర్, మార్చి 19: ఐక్యంగా పోరాడి గురుకుల్ విద్యాలయాన్ని కాపాడుకోవాలని మాజీ సర్పంచ్ యాదగిరి యాదవ్ కోరారు. ఘట్‌కేసర్ పట్టణంలోని పోస్టాఫీస్ వద్ద సేవ్ గురుకుల్ ఉత్తరాల ఉద్యమంలో భాగంగా పూర్వ విద్యార్థి లంబ లక్ష్మణ్ యాదవ్ బుధవారం ఉత్తరాలను స్పీడ్ పోస్ట్ ద్వారా ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, మంత్రులకు పంపించారు. ఈకార్యక్రమంలో పూర్వ విద్యార్థులు సత్యనారాయణ, నీలం ప్రవీణ్, మాను క కుమార్, అందేలా సాయి యాదవ్, కన్నె మల్లేష్, నాగిన్ రాజు, లంబ వినయ్, హరీష్ తదితరులు పాల్గొన్నారు.

పోచారం మున్సిపాలిటీ మేనేజర్‌గా టి. అశోక్

పోచారం,మార్చి19: పోచారం మున్సిపాలిటీ మేనేజర్‌గా టి.అశోక్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు.సంగారెడ్డి మున్సిపాలిటీ నుంచి పదోన్నతితో పోచారం మున్సిపాలిటీ మేనేజర్‌గా అశోక్ బదిలీ పై వచ్చారు.ఈ సందర్భంగా ఆయనను కమిషనర్ వీరారెడ్డి , మున్సిపాలిటీ అధికారులు ,సిబ్బం ది సన్మానించారు. పన్నుల వసూళ్లు, ఎల్ఆర్ఎస్ తదితర అంశాల పై మేనేజర్ అధికారులు,సిబ్బందితో సమావేశం నిర్వహించారు.

కార్పొరేట్ కబంధ హస్తాల్లో వ్యవసాయ రంగం కుదేలు

జవహర్‌నగర్, మార్చి 19: కార్పొరేట్ కబంధ హస్తాల్లో... దేశ వ్యవసాయ రంగం కుదేలవుతుందని, కేంద్రంలోని బీజేపీ, రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వాలు పూర్తిగా విస్మరించాయని, దేశంలో రైతు ఆత్మహత్యలు నానాటికి పెరుగుతున్న పట్టించుకున్న పాపానపోలేదని రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి నిమ్మల నర్సింహులు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి శంకర్ దయ్యబట్టారు. జవహర్‌నగర్ కార్పొరేషన్ గిరిప్రసాద్‌నగర్‌లో జిల్లా రైతు, వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ఈ నెల 25, 26, 27న నిజామాబాద్‌లో నిర్వహించే రాష్ట్ర రైతు సంఘం తృతీయ మహాసభలను జయప్రదం చేయాలని కోరుతూ బుధవారం కరపత్రాలను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు జంగయ్య, వెంకటయ్య, రాజేశ్వరి, శ్యామల లత, ఐలయ్య, వెంకటయ్య, కుమార్, రాముచారి, లింగయ్య, శ్రీనివాస్ నాయక్, రవితేజ, పద్మ, అనసూయ తదితరులు పాల్గొన్నారు.

వ్యాపారులతో సమన్వయంగా మెలగాలి

జవహర్‌నగర్, మార్చి 19: కార్పొరేషన్‌లోని చిరు వ్యాపారులతో కాట్రాక్టర్లు సమన్వయంగా మెలగాలని కమిషనర్ ఎన్ వసంత సూచించారు. జవహర్‌నగర్ కార్పొరేషన్ కార్యాలయంలో బుధవారం కమిషనర్ ఎన్ వసంత ఆధ్వర్యంలో 2025-26 సంవత్సరానికి తైబజార్ వేలం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ తైబజార్ వేలంలో ఇద్దరు కాంట్రక్టర్లు పాల్గొని వేలం పాడగా కొత్తకొండ వేణు రూ. 10లక్షలలకు దక్కించుకున్నాడు. ప్రభుత్వ నిబంధలకు విరుద్ధంగా ఛార్జీలు వసూలు చేస్తే చట్టరిత్యా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ నగేష్‌బాబు, ఆర్‌వో వెంకటేశం, ఆర్ఐ కృష్ణారెడ్డి, మాజీ మేయర్ శాంతి, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

బోడుప్పల్‌లో తాగునీటి కష్టాలు మొదలు

బోడుప్పల్, మార్చి 19: బోడుప్పల్ నగరపాలక సంస్థ పరిధిలో తాగునీటి కష్టాలు మొదలయ్యాయి. 160 కాలనీలు, 1,5 లక్షల జనాభా,36వేల పైచిలుకు గృహాలు కలిగిన బోడుప్పల్ నగర పాలక సంస్థ పరిధిలో గతంలో రోజు విడిచి రోజు తాగునీరు సరఫరా జరిగేది. వేసవి కాలం సమీపిస్తున్న నేపథ్యంలో జలమండలి అధికారులు ప్రస్తుతం మూడు,నాలుగు రోజులకు ఒకసారి తాగునీటిని సరఫరా చేస్తున్నారు. కీలక ప్రాంతాల్లో రెండు రోజులకు ఒకసారి నీటిని వదులుతున్నా.. మరికొన్ని ప్రాంతాల్లో ప్రజలు తీవ్ర నీటి ఇబ్బందిని ఎదుర్కొంటున్నారు. ఎండలు తీవ్రమవుతున్న నేపథ్యంలో నీటి ఎద్దడిని తట్టుకునేందుకు జలమండలి అధికారులు ప్రత్యేక చర్య తీసుకుంటున్నారు .నీటి వృథా జరగకుండా స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నారు. తాగునీరు సరిగా సరఫరా జరగడం లేదని ప్రతిరోజు భారీగా ఫిర్యాదులు అందుతున్నాయి. సిబ్బంది సమన్వయ లోపంతో తాగునీటి సరఫరాలో ఇబ్బందులు ఏర్పడుతున్నాయని అధికారులు తెలుపుతున్నారు.

పశువుల కొట్టంగా పార్కు స్థలం



రాజశేఖర్ కాలనీకి చెందిన పార్కు స్థలంలో పశువులను కట్టేసిన దృశ్యం

బోడుప్పల్, మార్ 19: ప్రజాప్రయోజనాల కోసం ఉపయోగించుకోవాల్సిన పార్కు స్థలం పశువులదొడ్డిగా మారింది. బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి రాజశేఖర్ కాలనీకి చెందిన పార్కు స్థలాన్ని కొందరు పశువుల శాలగా మార్చారు.

అధికారుల పర్యవేక్షణ లోపంతో ప్రజా ప్రయోజనాల కోసం ఉపయోగించుకోవాల్సిన పార్కు స్థలంలో యథేచ్ఛగా పశువులను కట్టేస్తూ.. వాహనాలను పార్కు చేస్తున్నారని స్థానిక కాలనీవాసులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు పార్కును పరిరక్షించాలని కాలనీవాసులు కోరుతున్నారు.

ఎంఈఓగా కమలాకర్ బాధ్యతలు స్వీకరణ